# తత్కాల్ సేవలు పునరుద్ధరించాలి




మచిలీపట్నం, జూలై 25(మనం న్యూస్): చల్లపల్లిలో రైల్వే తత్కాల్ సేవలు పునరుద్ధరించాలి అని తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం మచిలీపట్నం పోస్టల్ శాఖ సూపరింటెండెంట్ బీ.శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు. గతంలో నందమూరి హరికృష్ణ రాజ్యసభ సభ్యులుగా ఉన్న సమయంలో చల్లపల్లి పోస్ట్ ఆఫీసులో రైల్వే టికెట్ల బుకింగ్ తత్కాల్ కౌంటర్ ప్రారంభించినట్లు తెలిపారు. ఇటీవల నిలిచిన ఆ కేంద్రం సేవలు పునరుద్ధరించాలని కోరారు.


# మనం



## కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు



శనివారం | 26 | జూలై | 2025 | పేజీలు: 6


# ఇంద్రకీలాద్రికి శ్రావణ శోభ



5 లో

శ్రావణమాసం దుర్గ గుడిలో ప్రత్యేక కుంకుమార్చన పూజలు

తొలి శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు

భక్తుల సౌకర్యం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టిన ఈవో శీనా నాయక్

-విజయవాడ పశ్చిమ, మనం న్యూస్



2 లో

## క్రీడలు క్రీడా స్ఫూర్తి యువతకు మార్గనిర్దేశం చేస్తాయి

క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## వరద వదంతులు ప్రజలు నమ్మవద్దు

అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నాం

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు



2 లో



2 లో

## జాతీయ వాదం, సాంస్కృతిక వాదం కలబోస్తే కోట శ్రీనివాసరావు

సినీ నటుడు కోట శ్రీనివాసరావు సంతాప సభ లో వక్తల భాషణం



## అధికారులతో సమీక్ష నిర్వహించిన ఇన్‌ఛార్జ్ కలెక్టర్

3 లో

## అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండండి

అల్పపీడనం ప్రభావంతో కురిసే భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

కలెక్టరేట్లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూం

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



5 లో

## అక్షరాంధ్ర.. స్వర్ణాంధ్రకు వెలుగుబాట

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



4 లో



6 లో

## విజయవాడ ఉత్సవ్ -2025ను సమిష్టిగా విజయవంతం చేద్దాం

విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

దసరా శరన్నవరాత్రుల తొమ్మిది రోజులు విజయవాడ ఉత్సవ్ -2025

## క్రీడలు క్రీడా స్ఫూర్తి యువతకు మార్గనిర్దేశం చేస్తాయి

- **క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**విజయవాడ సెంట్రల్,జూలై 25 (మనం న్యూస్):** విజయవాడ జూలై తైక్వాండో పోటీలను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం నాడు ప్రారంభించారు. విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో నేటి నుండి 27 వరకు 3 రోజుల పాటు జరగనున్న 10వ జాతీయ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్షిప్ - 2025 పోటీలను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తైక్వాండో వంటి పోటీలు క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతోపాటు యువతకు అనుకూల దిశలో మార్గనిర్దేశం చేస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి అన్ని విధాల మద్దతు ఇస్తుంది అని తెలిపారు. ది కృష్ణా జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక పోటీలకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్, అసోసియేషన్ కార్యదర్శి ఎల్. శివభాస్కర్, ఎపిటిఇఎ ఇసి మెంబర్ పి. బాలకృష్ణ, వి. రాము తదితర తైక్వాండో సభ్యులు పాల్గొన్నారు.

## వరద వదంతులు ప్రజలు నమ్మవద్దు

- **అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నాం**
- **ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు**



**విజయవాడ సెంట్రల్,జూలై 25 (మనం న్యూస్):** విజయవాడలోని 61 వ డివిజన్ లో రూ.18 లక్షల వ్యయంతో డ్రైనేజ్ నిర్మాణ పనులకు శుక్రవారం నాడు స్థానిక ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు శంకుస్థాపన చేశారు. స్టార్మ్ వాటర్ డ్రైనేజ్ కై సెంట్రల్ నియోజకవర్గం కు 200 కోట్ల మేర ప్రతిపాదనలు పురపాలక శాఖ మంత్రి నారాయణకు అందచేశామన్నారు. సెంట్రల్ నియోజకవర్గం లోని 61 వ డివిజన్ పాత పాయకాపురం వంగవీటి మోహన రంగా విగ్రహం వద్ద సైడ్ డ్రైన్స్ కు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. గత వైసిపి ఐదేళ్లలో నిర్లక్ష్యం కాబడిన అన్ని పనులను ఎన్డిఎ కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలో వేగవంతంగా పూర్తి చేస్తూ, ఇప్పటికే రూ.240 కోట్ల తో నియోజకవర్గన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసామన్నారు. గత ఏడాది బుడమేరు ముంపుకు ఈ ప్రాంతం గురి అయిందన్నారు. భవిష్యత్ లో మరెప్పుడూ ఇలాంటి పరిస్థితి రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బుడమేరు కాలువలను ఆధునికరించడం జరిగిందన్నారు. అన్ని రకాలుగా బుడమేరు వరద విజయవాడకు తగలకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బుడమేరు శాశ్వత పరిష్కారం కోసం నాలుగు వేల కోట్ల ఖర్చు చేసి కృష్ణ నది వైపు బుడమేరు వరద నీరు డైవర్షన్ అయ్యేలా వెలగలేరు నుండీ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కాలువలు అన్నిటిని పటిష్టం చేయడం జరుగుతుందన్నారు. వర్షాలు పడుతున్న కారణంగా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం ఏమి లేదన్నారు. వరద వదంతులు ప్రజలు నమ్మవద్దన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నామన్నారు. ఈ వరద వందతుల పట్ల ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 61వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కమిటీ పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్. ఓ .సీ అందజేత



**విజయవాడ పశ్చిమ, జూలై 25 (మనం న్యూస్):** ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్.ఓ.సి లను (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాన్ని శుక్రవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో బీజేపీ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్, 40వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పీవీ చిన సుబ్బయ్యులతో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అందజేశారు. 40వ డివిజన్ బ్యాంక్ సెంటర్ కు చెందిన షేక్ నజీయ( 38) గాల్ స్టోన్ సమస్యతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలుపగా 40 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పీవీ చిన సుబ్బయ్య ఎన్డీఏ కార్యాలయంలో ఎల్. ఓ .సీ కొరకు దరఖాస్తు చేశారు. వారికి రూ 1లక్ష 46 వేల ఎల్.ఓ.సీ ను ఎన్డీఏ కూటమినేతలతో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అందజేశారు. త్వరితగతిన ఎల్.ఓ.సి మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు ఫణీంద్ర, నారాయణ, సురేష్, సంతోష్ సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## జాతీయ వాదం, సాంస్కృతిక వాదం కలబోస్తే కోట

- **సినీ నటుడు కోట శ్రీనివాసరావు సంతాప సభ లో వక్తల భాషణం**



**విజయవాడ సెంట్రల్,జూలై 25 (మనం న్యూస్):** కోట శ్రీనివాసరావు గొప్ప జాతీయ వాది అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ అన్నారు. శుక్రవారం నాడు విజయవాడలోని గాంధీనగర్ ఐలాపురం హోటల్ లో నిర్వహించిన సంతాప సభలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ తో కలిసి ఆయన పాల్గొని ప్రసంగించారు. జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ప్రముఖ సినీ నటులు కోట శ్రీనివాసరావుకి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్ మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి, నవరస నటన సార్వభౌముడు,పద్మశ్రీ కోటా శ్రీనివాసరావు మరణం అందరిరికి తీరని లోటని, ఆయన భారతీయజనతాపార్టీ మాజీ ఎమ్మెల్యే గా, సామాజిక వేత్తగా, సినీ రంగంలో ఆర్టిస్టులకు అండగా ఉంటూ, తెలుగు చిత్ర పరిశ్రమలో పక్క రాష్ట్రాల అర్టిస్టుల ఆదిపత్యాన్ని వ్యతిరేకిస్తూ, భారతీయ జనతాపార్టీ సిద్దాంతాలను, హిందుత్వాన్ని గురించి నిర్భయంగా మాట్లాడిన గొప్ప నాయకుడే కాకుండా తెలుగు మాండలికంలో అనేక యాసలు మాట్లడ గలిగిన గొప్ప వ్యక్తి కోటాశ్రీనివాసరావు అని ఆయన కొనయాడారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో ఇళ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇళ్లు నిర్మాణానికి ఆద్యుడు కోట శ్రీనివాసరావు అని అన్నారు. నాటకరంగం నుంచి ఎదిగి ప్రాణం ఖరీదు సినిమాతో సినిమారంగంలో ప్రవేశించి తెలుగు,తమిళ్ ,కన్నడ తదితర భాషల్లో సుమారు 750 సినిమాలు నటించి 9 నంది అవార్డులు,పద్మ శ్రీ అవార్డు గ్రహీత విలక్షణ నటులు,బహుముఖ ప్రజ్ఞాశాలి కోటా శ్రీనివాసరావు అని, ఆయన ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా గ్రామాలకు రోడ్లు పేదలకు ఇళ్ళు ఇచ్చేవారిని, మరి పట్టణాలలో ఉండే పేద ప్రజలకు కూడా ఇల్లు ఇవ్వాలని ఆయన అప్పట్లో కేంద్ర మంత్రిగా ఉన్న వెంకయ్యనాయుడి ని అడగటం జరిగిందని, ఆయన కోరిక మేరకు వెంకయ్య నాయుడి మోదితో చర్చించి ఇప్పుడు పట్టణ ప్రాంతాలలో ఇస్తున్న ప్రధాని ఆవాస యోజన ద్వారా పట్టణ ప్రాంత ప్రజలకు ఇస్తున్న ఇళ్ళని, కోటాశ్రీనివాసరావు సంకల్పం ద్వారానే ఇప్పుడు 1కోటి 30లక్షల ఇళ్ళు పేద ప్రజలకు మంజూరయ్యాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బాబు మోహన్ సుప్రసిద్ధ సినీ నటులు, మాజి మంత్రి ఫోన్ ద్వారా లైవ్ లో మాట్లాడుతూ అన్న కోటా శ్రీనివాస రావు సినీ ప్రస్థానం ప్రాణం ఖరీదు సినిమా నుండి ప్రారంభమయ్యిందని, బొబ్బిలిరాజా సినిమాలో తమకు పరిచయమయ్యిందని, ప్రతిఘటన సినిమా ద్వారా ఆయనకు మంచి పేరు వచ్చిందని, మామగారు సినిమా నుండి తమ జోడి ప్రారంభ మయ్యిందని అన్నారు. తాము జంట పక్షుల్లాగా సినిమాలు చేస్తూ, కలిసిమెలసి అన్నదమ్ముల్లా రాత్రిపగలు తేడా లేకుండా ఎన్నో హిట్ చిత్రాల్లో నటించామని అన్నారు. దేవుడు తమ ఇద్దరి జీవితాల్లో ఒక విషాధఘటన మిగిల్చాడని, తమ ఇద్దరి కుమారులు రోడ్డు ప్రమాందలో చనిపోయారని ఆవేధన వ్యక్తం చేశారు. సినిమాలోనే కాకుండా రాజకీయ నాయకులుగా ఎమ్మెల్యేలుగా అసెంబ్లీలో నవ్వులు పూయించామని అన్నారు. నామాట ఆయన, ఆయన మాట నేను వినే వారమని చనిపోయే ముందు రోజు కూడా తనతో మాట్లాడాడని తెలిపారు. ఆయన లేని లోటు అందరికంటే తనకే ఎక్కువని ఆయన ఈ సందర్భంగా భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో కైకలూరు మాజీ శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తదితరులు పాల్గొన్నారు.

## పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రత్యేక అభిషేకం

**మైలవరం జులై 25 మనం న్యూస్:** స్థానిక గ్రామంలో వేంచేసి ఉన్నటువంటి శ్రీ కోదండ రామాలయం స్వామి వారి దేవస్థానంలో స్వామివారి పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రత్యేక అభిషేకం జరిగినది. ఈ కార్యక్రమం సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు బయన శ్రీనివాసరావు, కొప్పు, సత్యనారాయణ రావు, యూఎస్ఏ కాజా, రామ సీత సౌమ్య, యుఎస్ఏ అలవల ఉదయ భాస్కర లక్ష్మి, శివ నరసింహ, కల్లూరు రాంబాబు అండ్ సన్స్, మారేమళ్ళ నాగేశ్వరావు, జూలూరు వెంకట మధు గురు ప్రసాద్ అండ్ బ్రదర్స్, జూలూరు సుబ్బారావు అండ్ సన్స్, కల్లూరు శివన్నారాయణ, పెరుమళ్ళ వెంకటేశ్వరరావు అండ్ సన్స్, పొట్టిముత్యపు ప్రభాకర్ రావు, పొట్టిముత్యపు అప్పారావు, దూపగుంట్ల నారాయణ, కల్లూరు గోపి, గణపవరపు శివశంకరరావు, వారి కుటుంబ సభ్యులు సహకరించినారు. కమిటీ వారి కుటుంబానికి స్వామి వారి అమ్మవారి ఆశీస్సులు అష్టైశ్వర్య భోగభాగ్యాలు కలుగజేయాలని కోరుకుంటున్నారు.

## న్యాయవాదుల పరిరక్షణకై చట్టాలు చేయండి

- **ఐ ఏ ఎల్ రాష్ట్ర కార్యదర్శి బుద్ధవరపు వెంకట్రావు డిమాండ్**




**మైలవరం జులై 25 మనం న్యూస్:** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఐ ఏ ఎల్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక కోర్టు హాల్ వద్ద న్యాయవాదులు ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారంపై నిరసన తెలియజేశారు. న్యాయవాదులపై రోజురోజుకు పెరుగుతున్న భౌతిక దాడులు, బెదిరింపులు, కిడ్నాప్లు, హత్యలు, హత్య ప్రయత్నం వృత్తి రీత్యా న్యాయవాదులు ఇబ్బందులకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం 'ఏపీ న్యాయవాదుల పరిరక్షణ చట్టం' తీసుకురావాలని ఐ ఏ ఎల్ రాష్ట్ర కార్యదర్శి బుద్ధవరపు వెంకటరావు డిమాండ్ చేశారు. మైలవరంలో నూతన కోర్టు ప్రాంగణంలు నిర్మాణ అనుమతులు, నిధులు మంజూరు తో వెంటనే ప్రారంభించాలని, రాష్ట్రవ్యాప్తంగా న్యాయమూర్తులకు ఖాళీలను భర్తీ చేయాలని, న్యాయవాదులకు వెల్ఫేర్ ఫండ్ 6లక్షల నుంచి 10 లక్షలు చేయాలని, న్యాయవాదులకు కోర్ట్ కాంప్లెక్స్ దగ్గర కాలనీ నిర్మించాలని, ఇటీవల మరణించిన న్యాయవాదుల కుటుంబ సభ్యులకు డెత్ బెనిఫిట్స్ ను వెంటనే ఇవ్వాలని, జూనియర్ న్యాయవాదులకు నెలకు పదివేల రూపాయలు భృతి ఇవ్వాలని తదితర సమస్యలపై న్యాయవాదులు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ రాష్ట్ర కార్యదర్శి వెంకట్రావు, మైలవరం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పివి శేషగిరిరావు, మధు ఆంజనేయులు, ముల్లంగి రవికుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు రావూరి రమేష్ బాబు, జి శ్రీనివాసరావు, ఐ ఏ ఎల్ జిల్లా నాయకులు వీ టి కిషోర్, ఎం శరత్ బాబు, పి రాము, ఎం తనోజ్, ఎం శివ, మహిళా న్యాయవాది ఎం దివ్య తేజ తదితరులు పాల్గొన్నారు.

## లంక లితీష్‌ను సన్మానించిన పద్మశాలిల సంఘం



**మైలవరం జులై 25 మనం న్యూస్:** స్థానిక మండలంలో లంక లితీష్ ను పద్మశాలీల సంఘుసభ్యులు సన్మానించినారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పట్టణంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న లంక లితీష్ మా పద్మశాలీల కళ్యాణ మండపానికి సీసీ కెమెరాలు ఆవశ్యకత గమనించి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందుకు కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు లంక లితీష్ ను శాలువాతో సన్మానించినారు. లితీష్ మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ జీవితంలో అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీల కమిటీ సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.


# ప్రభుత్వ ఉచిత ఇసుకకు ఉచిత లోడింగ్ అవకాశం కల్పించండి



- **తిరుపతమ్మ దేవాలయ మాజీ చైర్మన్ నూతలపాటి చెన్నకేశవులు**

**పెనుగంచిప్రోలు, జూలై 25(మనం న్యూస్):** మున్నేరు రేవులో ట్రాక్టర్ లో ఇసుక లోడింగ్ ని ఉచితంగా అందిస్తానని పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవాలయ మాజీ చైర్మన్ నూతలపాటి చెన్నకేశవులు అన్నారు. దీనికి సంబంధించి శుక్రవారం నాడు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మిషన్లను పెట్టి ట్రాక్టర్ ల వద్ద 500 రూపాయల నగదును వసూలు చేస్తున్నారన్నారు.గత వైసిపి ప్రభుత్వం లో పెనుగంచిప్రోలు గ్రామంలో ఇసుక తోలకానికి, ప్రస్తుతం ఉచిత ఇసుక తోలకానికి వంద రెండు వందలే తేడా మాత్రమే ఉందన్నారు.ఇసుక తరలింపులో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు చింతలపాటి సీతరామయ్య ఉన్న సంగతి అందరికి తెలిసిందేనని ఆయన అన్నారు.రోజుకి వంద ట్రాక్టర్ల ఇసుక లోడింగ్ అవుతున్నాయని,వీటిలో సుమారు 30 ట్రాక్టర్ల లోపే స్థానిక ప్రజానికానికి ఉపయోగపడుతున్నాయని ఆయన తెలియజేశారు.మిగిలినవి ఇతర ప్రాంతాలకు ఇసుక రెండున్నర రెట్లు గిరాకీ ఉండటంతో తరలి వెళ్ళుతున్నాయని ఆయన అన్నారు.మండల పార్టీ నాయకులు వ్యక్తిగతంగా అందరిని కలుపుకొని పోకపోవడంతో సీనియర్లైన తాము ఇబ్బందులు పడుతున్నామని ఆయన తెలియజేశారు.ప్రజా అవసరం కోసం తెలుగుదేశం ప్రభుత్వానికి మంచి గుర్తింపు తెచ్చేలా ఉచిత ఇసుకను అందరికి అందించాలనే ఉద్దేశంతో తాను లోడింగ్ ఉచితంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ అవకాశాన్ని స్థానిక నాయకులు ఆలోచించాలని ఆయన కోరారు.మండల పార్టీ అధ్యక్షులు వ్యక్తిగత ధోరణికి పోకుండా అందరిని కలుపుకొని పోవాలని తెలియజేశారు.దీని పై అధిష్టానం ఆలోచించాలని కోరారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో జర్నలిస్ట్ కాలనీ



- **చైర్మన్ వార్డులోని జర్నలిస్టులకు నిరాదరణ**
- **అభివృద్ధి చేయలేనంటున్న చైర్మన్**

**ఉయ్యూరు, జులై 25 (మనం న్యూస్):** ప్రజా సమస్యలు వెలికితీస్తూ, ఎన్నో ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేసే ఫోర్త్ ఎస్టేట్ మీడియా పరిస్థితి పట్టణంలో దయనీయంగా మారింది. సుదీర్ఘకాలం పాత్రికేయ వృత్తిలో పనిచేస్తూ తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకొని తన వృత్తికి చిహ్నంగా ప్రభుత్వం అందించిన నివేశన స్థల పట్టాలు పొందిన పాత్రికేయుల పరిస్థితి దయనీయంగా మారింది. వివరాలు ఎలా ఉన్నాయి. పాత్రికేయ వృత్తిలో సుదీర్ఘకాలంగా పనిచేస్తూ సమాజ సేవ చేస్తున్న తమకు నివేసిన స్థలాలు అందించాలని 2007వ సంవత్సరంలో ఉయ్యూరు ప్రెస్ క్లబ్ గా ఏర్పడి పాత్రికేయులు అప్పటి ప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. ఫలితంగా 2007 అక్టోబర్ 10న అప్పటి ఉయ్యూరు నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకొని స్థానికంగా ఉన్న ఇళ్ల స్థలాల కొరతను నివారించేందుకు పేదలకు నివేశన స్థల పట్టాలని అందించాలని తీర్మానించారు. అందులో భాగంగా అప్పట్లో పాత్రికేయ వృత్తిలో ఉన్న విలేకరులు కూడా పట్టాలు అందించాలని స్థల నిర్ణయం చేశారు అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి సర్వతో చొరవతో అప్పటి ఉయ్యూరు శాసనసభ్యులు ప్రస్తుత రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కేపీ సారధి నేతృత్వంలో అభివృద్ధి కమిటీ 11 మంది అప్పటి పాత్రికేయులకు నివేసిన స్థల పట్టాలు ఇచ్చేందుకు తీర్మానించారు. అన్ని రాజకీయ పక్షాలు ఈ తీర్మానానికి మద్దతు పలికి ఏకగ్రీవంగా ఆమోదించి స్థానిక గరికపర్రు రోడ్డులో ఉన్న ప్రభుత్వ భూమిని పట్టాలుగా ఇచ్చేందుకు ఆమోదించారు. సుమారు శతాబ్ద కాలం పైగా ఆక్రమణకు గురై ఉన్న ఈ భూమిని వామపక్ష ఉద్యమ ఫలితంగా స్వాధీనం చేసుకున్న రెవెన్యూ శాఖ వాటిని విలేకరులకు పట్టాలుగా ఇచ్చేందుకు నిర్ణయించారు అందులో భాగంగా ఒక్కొక్క విలేకరికి రెండున్నర సెంట్ల భూమిని ఇచ్చేందుకు కేటాయించారు. 2008 సంవత్సరంలో స్థానిక వి ఆర్ కె ఎం పాఠశాల ఆడిటోరియంలో జరిగిన భారీ బహిరంగ సభలో పాటు కేపీ సారథితో పాటు అప్పటి శాసన మండల సభ్యులు రాజేంద్రప్రసాద్, నూజివీడు ఆర్డీఓ వెంకటరావు, ఉయ్యూరు తహసీల్దార్ ప్రసూనాంబ, అభివృద్ధి కమిటీ సభ్యుల సమక్షంలో పాత్రికేయులతో పాటు వందలాది మందికి నివేసిన స్థల పట్టాలని అందించారు. ప్రెస్ క్లబ్ చొరవతో అప్పటి రెవిన్యూ అధికారులు మండల సర్వేయర్ నివేసిన స్థలాలను విభజించి పాత్రికేయులకు అందించారు. ఆ స్థలాల్లో ఇల్లు నిర్మించేందుకు అవసరమైన ఇంటి ప్లాను అప్పటి గ్రామ సర్పంచ్ అంగడాల వెంకటేశ్వరావు నేతృత్వంలోని పాలకవర్గం ఆమోదించింది ఇంటి పనులు నిర్ణయించింది. అప్పటి ప్రభుత్వ పథకం ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసింది ఫలితంగా కొంతమంది పాత్రికేయులు ఇల్లు నిర్మించుకొని నివాసాలను ఏర్పాటు చేస్తున్నారు విద్యుత్ శాఖ విద్యుత్ కనెక్షన్ ఇచ్చింది. ఆ తర్వాత ఉయ్యూరు గ్రామ పంచాయతీ నగర పంచాయతీగా రూపాంతరం చెందటం తొలి మున్సిపల్ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు ఆ తర్వాత చైర్మన్ అబ్దుల్ కుద్దూస్ జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధిలో భాగంగా తీర్మానం చేసి కచ్చా రోడ్లను నిర్మించారు. పత్రికేయ వృత్తిలో ఉన్న ఈ పాత్రికేయల్లో ఎవరు నాయకులకు వ్యతిరేకంగా వార్తలు రాసిన ఆ నాయకులు ఈ కాలనీపై అధికారులకు ఫిర్యాదులు చేయడం, వాటిని విచారణకు స్వీకరించటం, ఫలితంగా అభివృద్ధి ఆగిపోవడం జరుగుతూ వస్తోంది. 2009లో ఇప్పటి పాలకుల కొందరి ప్రోత్బలంతో సామాజిక కార్యకర్త పేరుతో ఓ వ్యక్తి స్థానికంగా ఇచ్చిన ఇళ్ల స్థలాల పట్టాలపై ఉమ్మడి హైకోర్టులో ప్రజా ప్రయోజనాలు వ్యాధ్యాన్ని వేయడం జరిగింది. అందులో కొంతమంది పాత్రికేయులు కూడా అనర్హులంటూ పేర్కొనడం జరిగింది. వందలాది మందికి పట్టాలు ఇచ్చినప్పటికీ కోర్టు కేసు కారణంగా అవి ముందుకు సాగలేదు. నాలుగు దశాబ్దాలకు పైగా నివేశన స్థల కొరతను ఎదుర్కొంటున్న ఉయ్యూరు పట్టణంలో పాలకులు మారిన ఈ సమస్య ఓ కొలిక్కి రాకపోవడం పాలకుల పనితీరుకు నిదర్శనంగా నిలిచింది. సుదీర్ఘ విచారణ అనంతరం 2012లో ఈ కేసును హైకోర్టు డిస్మిస్ చేసింది. ఆ తర్వాత అయినా జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి చెందుతుందని అందరూ భావించారు అందరి సమస్యలు వెలికి తీసే పాత్రికేయులు వారి సమస్యలు పరిష్కరించలేని పాలకులతో విసిగి వేసారి పోయారు. ఇటీవల ఈ విషయమై మున్సిపల్ చైర్మన్ ను కలిసి విజ్ఞప్తి చేయగా ఆ కాలనీ విషయంలో తానేమి చేయలేనని ఏదైనా చేయటానికి ఉపక్రమిస్తే ఎవరో ఒకరు ఫిర్యాదులు చేస్తున్నారని ఏ కాంట్రాక్టర్ ముందుకు రావడం లేదని వాపోయారు. పట్టణంలో కాల్వగట్లతో సహా అనుమతులు లేని ఎన్నో వెంచర్లకు పక్కా రోడ్లు నిర్మించిన పాలకవర్గం పాత్రికేయుల విషయంలో చొరవ చూపకపోవడం విమర్శలకు తావిస్తోంది. బురద రోడ్డులో చుట్టూ పొలాలతో నిత్యం విష నాగులతో ఎప్పుడు ఏం జరుగుతుందో అని పాత్రికేయ కుటుంబాలు బిక్ బుక్కుమంటున్నాయి. ఇప్పటికైనా పాలకులు స్పందించి ఈ కాలనీ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని పాత్రికేయుల విజ్ఞప్తి చేస్తున్నారు.

# అధికారులతో సమీక్ష నిర్వహించిన ఇన్‌ఛార్జీ కలెక్టర్



**మచిలీపట్నం, జులై 25 (మనం న్యూస్):** కలెక్టరేట్ క్షేత్రాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆర్టిజిఎస్, పి 4 సర్వే, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, సచివాలయ ఉద్యోగుల విడుదల, చేరిక, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, ఐ గాట్ కర్మయోగి శిక్షణ అంశాలపై ఇన్చార్జి జిల్లా కలెక్టర్ గీతాంజలి శర్మ జిల్లా అధికారులతో వర్చువల్ విధానంలో సమావేశమయ్యారు.జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ (ఆర్ టి జి ఎస్) లాగిన్ లోకి అన్ని ప్రభుత్వ కార్యాలయాల సర్క్యులర్లు, చట్టాలు, నియమాలు, ఉత్తర్వులు తదితర డాక్యుమెంట్లు అందుబాటులోనికి తీసుకు వస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పి 4 సర్వే కార్యక్రమాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, జిల్లాలో ఇప్పటివరకు68,000 బంగారు కుటుంబాలను, 1817 మంది మార్గదర్శిలను గుర్తించినట్లు తెలిపారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ముందుగానే బ్యాంకుల నుండి డ్రా చేసుకొని సచివాలయ సిబ్బంది ద్వారా ఆగస్టు ఒకటవ తేదీన పంపిణీకి సిద్ధంగా ఉంచామని తెలిపారు.

# న్యాయవాదుల నిరసన

**జగ్గయ్యపేట జూలై 25 మనం న్యూస్:** తమ సమస్యలను పరిష్కరించాలంటే సీనియర్ న్యాయవాది ఇవి జగన్నాధ రావు ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని న్యాయస్థానం వ ద్ద నిరసన తెలుపుతూ న్యాయవాదుల ప్రొటెక్షన్ యాక్ట్ ను తక్షణమే అమలు చేయాలనీ, జూనియర్ న్యాయవాదులకు నెలకు 10,000/- స్టైఫండ్ ఇవ్వాలని, న్యాయవాదుల డెత్ బెనిఫిట్స్ 10,00,000/- పెంచాలనే డిమాండ్స్ తో సీనియర్ న్యాయవాది ఇ వి జగన్నాధరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ సహేతుక డిమాండ్ లను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇ వి జగన్నాధరావు, బద్దుల వెంకట రామయ్య, పసుపులేటి సత్య శ్రీనివాసరావు,దామల సంతోష్, ఎం.కృష్ణయ్య, గొనెల వెంకటేశ్వర్లు, శ్రీనివాస గౌడ్, గురువులు రాజు, రావూరి ప్రసాద్,శేష కుమారి తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

**జగ్గయ్యపేట జులై 25 మనం న్యూస్:** జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అభినందించారు. జగ్గయ్యపేట పట్టణం బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్లోని ఇండోర్ స్టేడియం వద్ద శిక్షణ పొందుతున్న విద్యార్థులు జిల్లాలో అద్భుత ప్రదర్శనతో మెడల్స్ సాధించి, పట్టణ గౌరవాన్ని పెంచారు. విజయవాడ పట్టణంలోని చెన్నుపాటి స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి కృష్ణా జిల్లా అండర్-19 బ్యాడ్మింటన్ పోటీల్లో ఎస్. నటరాజ్ (బాయ్స్ విభాగం) గోల్ మెడల్ బి కార్తిష (గరల్స్ విభాగం) - గోల్ మెడల్ సిహెచ్ కోవిద్ కేతేశ్వర్ - అండర్-11 డబుల్స్ - బ్రాంజ్ మెడల్ కె చరణ్ - అండర్-15 విభాగం - బ్రాంజ్ మెడల్ సాధించారు. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన పోటీలలో టి నదియా - సిల్వర్ మెడల్ నల్గొండ జిల్లా కోదాడలోని ఈ ఆర్ ఎస్ స్టేడియంలోసాత్విక్ సాయి - అండర్-11 బాయ్స్ - గోల్ మెడల్ ఎం వర్షిత - అండర్-11 గరల్స్ - సిల్వర్ మెడల్ కె. రమ్య - స్పోరట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహించే సర్టిఫికేట్ కోర్సుకు ఎంపికై విజయవంతంగా పూర్తిచేశారు. ఈ గౌరవ ప్రదమైన విజయాలను పురస్కరించుకుని, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే స్వయంగా వారికి మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ జగ్గయ్యపేట నుండి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయికి ఎదిగే స్పోరట్స్ టాలెంట్ను ప్రోత్సహించడమే నా ప్రధాన లక్ష్యం. విద్యార్థులు క్రమశిక్షణతో సాధన చేస్తే అంతర్జాతీయ స్థాయిలో కూడా మెరిసే అవకాశముంది. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ కోచ్ కె గోపి ని ఎమ్మెల్యే రాజగోపాల్ ప్రత్యేకంగా అభినందించారు . ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఇర్రి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు అండగా పనిచేస్తా



**ఉయ్యూరు జులై 25 (మనం న్యూస్):** పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానీ కుండా, రైతుల సంక్షేమమే ధ్యేయంగా, వారికి అండగా ఉంటూ పని చేస్తానని చిన్న ఓగిరాల ప్రాథమిక సహకార వ్యవసాయ పరపతి సంఘం నూతన అధ్యక్షులు పాలడుగు రామకృష్ణ అన్నారు. శుక్రవారం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులుగా పాలడుగు రామకృష్ణ డైరెక్టర్ గా స్టానీ జోసెఫ్ లు ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేలా చర్యలు తీసుకుంటూ రైతుల ఆర్థిక బాధలు లేకుండా అండగా ఉండేలా సహకరిస్తానని చెప్పారు శాసనసభ పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్, మాజీ శాసనమండలి సభ్యులు వైవీబీ రాజేంద్రప్రసాద్ లు తనపై ఉంచిన బాధ్యతను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెనిగళ్ళ వెంకట కుటుంబరావు, గ్రామ సర్పంచ్ వెనిగళ్ళ శిరీష, మాజీ సర్పంచ్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాజీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి మోడరన్ పెంటాతలన్ పోటీలకు ఏకత్వా విద్యార్థులు



**వీరులపాడు, జూలై 25 మనం న్యూస్:** వీరులపాడు మండలంలోని పొన్నవరం ఏకత్వా పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 13మంది రాష్ట్రస్థాయి మో(డన్ పెంటాతలన్ పోటీలకు ఎంపికవటం ఎంతో గర్వకారణంగా ఉందని పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ డాక్టర్ అమరనేని మనోజ్ అన్నారు. వీరు 24వ తేదీన ఈడుపుగల్లులోని ప్రభుత్వ స్విమ్మింగ్ పూల్ నందు నిర్వహించిన జిల్లా స్థాయి మోడరన్ పెంటాదలేన్ ఎంపికలలో స్విమ్మింగ్, రన్నింగ్, ఫెన్సింగ్ వంటి క్రీడాంశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని. ఈ విద్యార్థులు జూలై 26, 27 తేదీలలో విజయవాడలోని బ్లూమింగ్ హేల్ అంతర్జాతీయ పాఠశాలలో జరగబోయే తొమ్మిదవ అంతర జిల్లాల మోడరన్ పెంటాతలేన్ పోటీలలో కృష్ణాజిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఈ మోడరన్ పెంటతలన్ ఎంతో సత్తువ, ఓర్పు కలిగిన క్రీడాంశాలతో కూడి ఉంటుందని ఇటువంటి విభిన్నమైన క్రీడను తమ పాఠశాలలో ప్రవేశపెట్టి ఎక్కువమంది విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహిస్తున్న వ్యాయామ విద్య విభాగాధిపతి విజయ్ కుమార్ గోగులమూడిని ఆయన ఎంతగానో ప్రశంసించారు.

# స్నేహాలయం వృద్ధాశ్రమకి చీరల పంపిణీ



**మచిలీపట్నం, జూలై 25, (మనం న్యూస్):** సుకర్లాబాద్ పదో డివిజన్ లోని స్నేహాలయ వృద్ధాశ్రమానికి బుధవారం వృద్ధులకు అవసరమైన చీరలను, నైటీలను ఆకూరి శ్వేత పంపిణీ చేశారు. సమాజసేవలో భాగంగా ప్రతి ఒక్కరూ వృద్ధుల పై ప్రేమ చూపించాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.సి.యం మిషనరీస్ ఫాదర్, సిస్టర్స్ సౌమ్య ప్రశాంతి, స్కూల్ టీచర్ సీత తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కచ్చితంగా జరగాలి

- వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర




**విజయవాడ సెంట్రల్, జూలై 25(మనం న్యూస్):** సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కచ్చితంగా జరగాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఈట్ స్ట్రీట్, వేముల శ్యామలాదేవి రోడ్డు, కర్నాటి రామ్మోహన్ స్కూల్ వీధి, విశాలాంధ్ర రోడ్, బి ఆర్ టి ఎస్ రోడ్, సి కె రెడ్డి రోడ్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శాతవాహన కాలేజీలో గల నాలుగు పోలింగ్ స్టేషనులను ఒకటి కర్నాటి రామ్మోహన్రావు స్కూల్లో, మూడు పోలింగ్ స్టేషన్లను ఎస్ఆర్ఆర్ కాలేజ్ లో ఏర్పాటు చేసేందుకు ఏ ఈ ఆర్ వో లు మరియు సెంట్రల్ తహసిల్దార్ ప్రతిపాదించగా, సెంట్రల్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మరియు కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం పరిశీలించారు. ఈట్ స్ట్రీట్ లో నిరంతరం డిసిల్టింగ్ పనులను చేస్తుండాలని పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని, ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ ను కచ్చితంగా నిషేధించాలని, ఎన్ఫోర్స్మెంట్ టీం కచ్చితంగా ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయాలని, విజయవాడ నగరం ప్లాస్టిక్ సింగిల్ యూస్ ప్లాస్టిక్ రహిత నగరంగా, పర్యావరణహిత నగరంగా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. కర్నాటి రామ్మోహన్ రావు స్కూల్ రోడ్లో పర్యటించి అక్కడ కాంపౌండ్ వాల్ సరిగ్గా లేదని ఇంజనీరింగ్ అధికారులు ఆ గోడను పునరుద్ధరించాలని, ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న భవన నిర్మాణ వ్యర్థాలను టౌన్ ప్లానింగ్ అధికారులు ఎప్పటికప్పుడు తరలించాలని అధికారులను ఆదేశించారు. విశాలాంధ్ర రోడ్డు పర్యటించి నగర సుందరీకరణ లో భాగంగా డివైడర్లలో గ్రీనరీ ని పెంచాలని, రంగులు వెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఏఈఆర్వోలు మరియు పర్యవేక్షణ ఇంజనీర్ ప్రాజెక్ట్ పి.సత్యకుమారి, సెంట్రల్ డిప్యూటీ తహసిల్దార్ సురేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి వాచ్ డాగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న డిఆర్వో



**మచిలీపట్నం, జూలై 25 (మనం న్యూస్):** కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా స్థాయి వాచ్ డాగ్ కమిటీ సమావేశం నిర్వహించి నీటి కాలువల సంరక్షణపై సమీక్షించారు. జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు మాట్లాడుతూ,ఆక్రమణలు, దుర్వినియోగం వల్ల జలవనరులు అంతరించి దుష్పరిణామాలకు దారితీయకుండా నివారించేందుకు రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ, ఇరిగేషన్ శాఖల అధికారులు వాచ్ డాగ్ కమిటీ సభ్యులుగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.పెనమలూరు, చల్లపల్లి, గూడూరు, ఘంటసాల వంటి మండలాల పరిధిలో ఆక్రమణలకు సంబంధించిన ఫిర్యాదులు అత్యధికంగా ఉన్నాయని, 15 రోజుల్లో పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

# దోమల నివారణకు ఫ్రైడే డ్రై డే కచ్చితంగా పాటించాలి



**విజయవాడ సెంట్రల్ జూలై 25(మనం న్యూస్):** దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి నివారణ కొరకు ఫ్రైడే డ్రై డే నిర్వాహణతో ప్రజలకు అవగాహన కల్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం పూర్ణనంద పేట లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు అవగాహన కల్పించారు. అందులో భాగంగా అక్కడ నివసిస్తున్న ప్రజల వారి ఇళ్లలో ఉన్న నీటి నిల్వలను శుభ్రం చేస్తూ ప్రతి ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని, వారికి అవగాహన కల్పిస్తూ దోమలు పెరగకుండా యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించడం వల్ల ప్రజలు దోమ కాటు వల్ల అనారోగ్యం పాలవకుండా ఉండవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా సైడ్ డ్రైన్లలో పూడికలు తీయడం, ఎమెల్ ఆయిల్స్ స్ప్రే చేయటం కలవర్ట్ ల వద్ద ఫాగింగ్ చేయడం వంటి యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించి దోమలను నియంత్రించేందుకు చర్యలు తీసుకున్నారు. తదుపరి గులాబీ తోట లో ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించి, ప్రతిరోజు నోడల్ ఆఫీసర్లు కచ్చితంగా తమ తమ అన్న క్యాంటీన్లను పరిశీలించి ఎటువంటి లోపం లేకుండా మరమ్మతులు లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ చూసుకోవాలని అధికారులని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జున రావు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, బయోలజీస్ట్ కామేశ్వరరావు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్ మలేరియా వర్కర్లు పాల్గొన్నారు.

# అక్షరాంధ్ర.. స్వర్ణాంధ్రకు వెలుగుబాట



- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ సెంట్రల్, జూలై 25(మనం న్యూస్)** స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి అక్షరాంధ్ర వెలుగుబాట అని.. సమష్టి కృషితో అక్షరాస్యత కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. ఉల్లాస్-అక్షరాంధ్ర అక్షరాస్యత కార్యక్రమంపై కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం కలెక్టరేట్లో జిల్లాస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి సంబంధించి అక్షరాస్యత లక్ష్యాలను చేరుకునేందుకు సరైన ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు. వయోజనులైన నిరక్షరాస్యులను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా గుర్తించడం జరిగిందని, వీరందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్ది జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషిచేయాలన్నారు. 2024-25లో ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమం కింద ఎంపిక చేసిన 16 గ్రామీణ మండలాల్లో నిరక్షరాస్యులయిన స్వయం సహాయక సంఘ మహిళలను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ ఏడాది అక్షరాంధ్ర అక్షరాస్యత కార్యక్రమం ద్వారా ఈ నెల 31వ తేదీ నాటికి మండలాల్లో వాలంటీర్ టీచర్లను గుర్తించి, మ్యాచింగ్ - బ్యాచింగ్ ద్వారా పదిమందికి ఒక వాలంటీర్ టీచర్ను మ్యాపింగ్ చేయాలన్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి 28 వరకు ఒకరోజు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం ఉంటుందని, తర్వాత మండలస్థాయిలో వాలంటీర్ టీచర్లు, రిసోర్స్ పర్సన్స్కు శిక్షణ కార్యక్రమాలు ఎంపీడీవో ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. ఆగస్టు 7వ తేదీ నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు 100 గంటల తరగతులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ తరగతుల్లో ఫంక్షనల్ లిటరసీతో పాటు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యతలో కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మార్చి నెలలో వారికి అసెస్మెంట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి జి.ప్రసాదరావు, డీఈవో యూవీ సుబ్బారావు, డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం తదితరులు పాల్గొన్నారు.

# సిఎం ఆర్ఎఫ్ నుండి ఎన్నేటి శ్రీనివాసరావుకు ఆర్థిక సహాయం



**మచిలీపట్నం, జూలై 25 (మనం న్యూస్):** మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో 26 డివిజన్ కు చెందిన ఎన్నేటి శ్రీనివాసరావుకు మంత్రి కొల్లు రవీంద్ర సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ 55 వేల 546 రూపాయల ఆర్థిక సహాయాన్ని శ్రీనివాసరావు, అతని కుటుంబ సభ్యులకు కూటమి నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి అధ్యక్షులు చెరుకూరి సూరిబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ మౌలాలి, మాజీ హాస్పిటల్ డైరెక్టర్ అజీమ్, బూత్ ఇన్చార్జిలు వన్నెంరెడ్డి ప్రసాద్, మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రికి శ్రావణ శోభ



**విజయవాడ పశ్చిమ, జూలై 25 (మనం న్యూస్):** తొలి శ్రావణ శుక్రవారం సందర్భంగా విజయవాడ ఇంద్రకలాద్రి కనకదుర్గమ్మ ఆలయం వివిధ పుష్పాలతో అందంగా ముస్తాబయింది. శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారి ఆలయంలో వివిధ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులందరికీ అధికారులు ఇఒ శీనా నాయక్ అధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జై భవాని.. జై జై భవాని అంటూ భక్తుల జేజేలతో ఇంద్రకీలాద్రి తొలి శ్రావణ శుక్రవారం నాడు మార్మోగింది. అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. కుంకుమార్చన పూజలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కుంకుమార్చన పూజలు ప్రారంభమయ్యాయి. ప్రతి గంటకు ఒక బ్యాచ్ చొప్పున సాయంత్రం ఐదు గంటల వరకు భక్తులందరికీ కుంకుమార్చన పూజలో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేశారు. తొలి శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారి ఆలయంలో విశేష పూజలు, ప్రత్యేక అలంకరణ చేశారు. శ్రావణమాసం తొలి శుక్రవారం రోజున అమ్మవారి ఆలయాన్ని ప్రత్యేక పూల అలంకరణలో సర్వం సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ ప్రాకార గోపురంలో శుక్రవారం ఉదయం నుంచి ప్రత్యేక కుంకుమార్చనలు పూజలు కొనసాగుతున్నాయి. శ్రావణ మాసంలో దుర్గా దేవికి కుంకుమపూజ ప్రీతికరం. శ్రావణమాసములో కుంకుమ పూజలతో పూజించడం అనేది ఒక సంప్రదాయం. కుంకుమ పూజతో పూజించడం వల్ల భక్తుల కష్టాలు తొలగి, సిరిసంపదలు చేకూరుతాయని భక్తులు నమ్ముతారు. శ్రావణమాసం ప్రతీ రోజు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు, ఒక గంటకు ఒక బ్యాచ్ చొప్పున ప్రత్యేక కుంకు మార్చనలు ఉభయ రుసుము వెయ్యి రూపాయలతో పూజకు ఇరువురు పాల్గొనవచ్చును. శ్రావణమాసంలో దుర్గా దేవిని పూజించడం వల్ల, కష్టాలు తొలగి, సిరిసంపదలతో పాటు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. శ్రావణ శుక్రవారం రోజున భక్తులకు చక్కని దర్శనం లభించినది. క్యూలైన్లు అన్నీ భక్తులతో ప్రశాంతంగా ఏర్పాటు చేయడమైనది. సాంకేతికత చర్యలు వినియోగించుకుంటూ సిబ్బందికి కార్యనిర్వాహణాధికారి శీనా నాయక్ ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేశారు. శ్రావణమాసంలో భక్తులు ఈ కుంకుమ పూజలు అవకాశాన్ని వినియోగించుకోవచ్చునని. శ్రావణమాసం దేవస్థాన సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించడమైనది. తొలి శ్రావణ శుక్రవారం రోజున భక్తులకు చక్కని దర్శనం లభించింది. భక్తులకు ప్రసాదాలు అం దజేస్తున్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు చేయూతగా నిలుస్తుంది



- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- రూ.96,728 సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**విజయవాడ తూర్పు, జూలై 25 (మనం న్యూస్) :** పేదల ప్రజలకు సీఎం సహాయ నిధి చేయూతగా నిలుస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఎంపీ కేశినేని శివనాథ్ తిరువూరు నియోజకవర్గానికి చెందిన బద్రి శ్యామల రావుకు రూ.96,728 సీఎంఆర్ఎఫ్ చెక్కును తిరువూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లెల శ్రీనివాసరావుతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాసరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోదుగు వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఫైజాన్, టిడిపి నాయకులు గద్దల కిషోర్, పింగళి శ్రీనివాసరావు, తెలుగు యువత నాయకులు హుస్సేన్, సీనియర్ నాయకులు నిరంజన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్

- 0866 2574454 నంబర్ తో ఏర్పాటు
- విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య వెల్లడి




**విజయవాడ సెంట్రల్, జూలై 25 (మనం న్యూస్):** బంగాళాఖాతంలో అల్ప పీడనం ప్రభావంతో విస్తారంగా కురుసున్న వర్షాల నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉన్నామని, నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 0866 2574454 నంబరుతో 24 గంటలూ పనిచేసే విజయవాడలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. డివిజన్ లో వర్షాల కారణంగా ఎలాంటి ఇబ్బంది ఎదురైనా ఈ ఫోన్ నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందించాలని ఆర్డీవో చైతన్య కోరారు.

# ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో వ్యాపార రంగం పుంజుకుంది



- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- బస్టాండ్ ఆవరణలో శ్రీ బాలాజీ షిర్డి హోటల్ ప్రారంభం

**విజయవాడ పశ్చిమ, జూలై 25 (మనం న్యూస్):** విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ లో ఎంపీ కేశినేని శివనాథ్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ లు శుక్రవారం నాడు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వ్యాపారస్తులు వ్యాపారం చేయటానికి భయపడే పరిస్థితి వుండేది..ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వ్యాపార రంగం పుంజుకుంది. రాష్ట్రం అభివృద్ధి పథం వైపు పయనిస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ పండిత్ నెహ్రూ బస్ స్టాండ్ ఆవరణలో కాళీమాత గుడి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ శిరిడి షిర్డి హోటల్ ప్రారంభత్సోవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ కేశినేని శివనాథ్ హాజరయ్యారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ లతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ ఈ హోటల్ ను శుక్రవారం ప్రారంభించారు.

# అధికారులూ క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండండి

- అల్పపీడనం ప్రభావంతో కురిసే భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి
- కలెక్టరేట్లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ సెంట్రల్, జూలై 25 (మనం న్యూస్):** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వచ్చే మూడురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వివిధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశించారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ మేరకు శుక్రవారం ఆయన అధికారులకు తాజా ఆదేశాలు ఇచ్చారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ మండల, డివిజన్, జిల్లాస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. ఇళ్లలోకి నీళ్లు వచ్చే పరిస్థితి లేకుండా చూడాలని సూచించారు. అవసరం మేరకు తక్షణం స్పందిం చేందుకు వీలుగా ఇప్పటికే రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్ డీ ఆర్ ఎఫ్ ) బృందం నగరంలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో 24 గంటలూ పనిచేసే 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. డివిజన్ల స్థాయిలోనూ ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేసి నిరంతరం పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించినట్లు తెలిపారు.ఎక్కడైనా చెట్లు పడిపోతే వెంటనే తొలగించేలా క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, నిత్యవసర సరుకులు పంపిణీపై ప్రధానంగా దృష్టి సారించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.


# ఉచిత కంటి వైద్య శిబిరం పోస్టర్ ఆవిష్కరించిన ఎంపీ కేశినేని



**విజయవాడ పశ్చిమ, జూలై 25 (మనం న్యూస్):** కేశినేని ఫౌండేషన్, ఫినిక్స్ ఫౌండేషన్ సంయుక్తంగా శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో జూలై 27వ తేదీ ఆదివారం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరం పోస్టర్ ను ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) విడుదల చేశారు. పశ్చిమ నియోజకర్గంలోని గణపతిరావు రోడ్ లోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీ కేశినేని శివనాథ్, నియోజకవర్గ పరిశీలకులు చిట్టాబత్తుని శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, రాష్ట్రమైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా తో కలిసి ఫ్రీ ఐ మెడికల్ క్యాంప్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ పశ్చిమ నియోజకవర్గంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

# బొబ్బర్లంక గ్రామాన్ని విస్తృతంగా అభివృద్ధి చేస్తున్నాం

- గ్రామంలో నూరు శాతం సీసీ రోడ్లు నిర్మించాం
- నూతన కమ్యూనిటీ హాలు ప్రారంభించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**మోపిదేవి జూలై 25(మనం న్యూస్):** బొబ్బర్లంక గ్రామాన్ని విస్తృతంగా అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం మోపిదేవి మండలం బొబ్బర్లంక ఎస్సీ కాలనీలో జిల్లా పరిషత్ 15 శాతం ఎస్సీ నిధులు రూ.10 లక్షలు, మండల పరిషత్ సాధారణ నిధులు రూ.5లక్షలు కలిపి రూ.15 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలును ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బర్లంకతో చిన్ననాటి నుంచి అనుబంధం ఉందన్నారు. బొబ్బర్లంక ఎస్సీ కాలనీవాసులు తనతో ఎంతో ఆత్మీయంగా ఉండేవారన్నారు. ఇక్కడ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి టీడీపీ ప్రభుత్వంలో రావెళ్ల కిషోర్ బాబు మంత్రిగా ఉన్న సమయంలో రూ.10 లక్షలు మంజూరు చేయించినా ప్రభుత్వం మారటంతో, ఆ నిధులు కాన్సిల్ చేశారని తెలిపారు. బొబ్బర్లంక ఎస్సీ కాలనీ వాసులకు ఇచ్చిన మాట ప్రకారం జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు రూ.10 లక్షలు, ఎంపీపీ రావి దుర్గావాణి సహకారంతో రూ.5లక్షలు మంజూరు చేయటంతో గ్రామ సర్పంచ్ దొప్పలపూడి గంగా భవాని సహకారంతో ఈ కమ్యూనిటీ హాలు నిర్మాణం పూర్తి కావటం శుభ పరిణామం అన్నారు. ఇటీవల కృష్ణానదికి భారీ వరదలు వచ్చిన సమయంలో సహాయక చర్యలకు గ్రామస్థులు ఎదుర్కొన్న ఇబ్బందులు గమనించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.95.70 లక్షలతో గ్రామంలో నూరు శాతం సీసీ రోడ్లు పూర్తయ్యేలా మొత్తం 17 సీసీ రోడ్లు, ఒక ప్రహరీ నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పిటిసి సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, ఎంపీడీఓ జంగం స్వర్ణ భారతి, పంచాయతీరాజ్ విభాగం డీఈఈ పగడాల సురేష్ బాబు, ఏఈఈ బొప్పన శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ ను కలిసిన టాస్క్ ఫోర్స్ ఏ.సి.పి



**విజయవాడ సెంట్రల్, జూలై 25 (మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సాధారణ బదిలీల నేపథ్యంలో ఎన్.టి.ఆర్.జిల్లా మహిళా పోలీసు స్టేషన్ లో ఏ.సి.పి.గా పని చేస్తున్న కె.లతా కుమారి ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనరేట్ లో టాస్క్ ఫోర్స్ ఏ.సి.పి.గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం శుక్రవారం నాడు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అంధించారు.

# ఏడాది పాలనలో ప్రజల్లో సంతృప్తి



**అవనిగడ్డ, జూలై 25(మనం న్యూస్):** రాష్ట్రాన్ని వైకాపా అప్పుల ఊబిలోకి నెడితే కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తోందని తెలుగుదేశం నేతలు పేర్కొన్నారు. అవనిగడ్డ మండల పరిధిలోని మేడిలంకలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నేతలు మాట్లాడుతూ గత ఏడాది కాలంగా రాష్ట్ర ప్రభుత్వ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల ఆదరాభిమానాలను చూరగొందన్నారు. గత వైకాపా పాలనలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిందన్నారు.ఇంటింటికీ తిరిగి ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పనితీరును వివరించారు.ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, క్రా సుధాకర్, బండే రాఘవ, పర్చూరి దుర్గాప్రసాద్,మండలి రామ్మోహన్ రావు, మెగావత్తు గోపి, తదితరులు పాల్గొన్నారు

# డివిజన్ అధ్యక్షులను అభినందించిన ఎంపీ



**విజయవాడ తూర్పు, జూలై 25 (మనం న్యూస్):** ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏడాది పాలనలో అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించేందుకు, పాలనపై ప్రజాభిప్రాయాలు తెలుసుకునేందుకు, సంక్షేమ పథకాల అమల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం తిరువూరు పట్టణంలో 1వ వార్డ్, 2వ వార్డ్ లోని అన్ని బూత్ లో పూర్తి చేసుకుంది. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేసినందుకు 1వ వార్డ్ టిడిపి అధ్యక్షుడు షేక్ మస్తాన్, 2వ వార్డ్ టిడిపి అధ్యక్షుడు షాహిన్ బాషాలను అభినందించి శాలువాతో సత్కరించారు.

# మైనర్లకు మోటారు సైకిల్స్ ఇవ్వొద్దు

- **గుడివాడ సబ్ డివిజనల్ పోలీసు అధికారి వి.దీరజ్ వినీల్**

**గుడివాడ, జూలై 25 (మనం న్యూస్):** శుక్రవారం నాడు సాయంత్రం గుడివాడ పట్టణ ఎజికె సెంటర్లో గుడివాడ సబ్ డివిజనల్ పోలీసు అధికారి వి.దీరజ్ వినీల్ అద్వర్యంలో గుడివాడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ హనీష్ లు వాహనాలు తనఖీ చేశారు. వాహనాల తనఖీలో భాగంగా నెంబరు ప్లేట్లు లేని మోటారు సైకిల్స్ ని గుర్తించి, విధిగా మోటారు సైకిల్స్ కు ప్రభుత్వ నిబందనల ప్రకారం నిర్ణీత నెంబరు ప్లేట్లు ఉండాలని ఆయన తెలిపారు. వాహనదారులు సరైన వాహన దృవ పత్రాలు కలిగి ఉండాలని, లైసెన్స్ లు లేకుండా వాహనాలు నడపకూడదని, మైనర్లకు మోటారు సైకిల్స్ ఇవ్వొద్దని హెచ్చరించారు. మానవ జన్మ అన్ని జన్మలలో అతి ముఖ్యమైన జన్మ అని అన్నారు. అందుకే ప్రతి వాహనదారుడు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా, కుటుంబాలు రోడ్డున పడకుండా రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. తప్పని సరిగా శిరస్త్రాణం ధరించాలన్నారు. మోటారు వాహనాల చట్టం గురించి అవగాహన కలిగించి, పలువాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ తనిఖీల్లో సబ్ ఇన్స్పెక్టర్ వి.జాస్మిన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# విజయవాడ ఉత్సవ్ -2025 ను సమిష్టిగా విజయవంతం చేద్దాం

- **విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**
- **దసరా శరన్నవరాత్రుల తొమ్మిది రోజులు విజయవాడ ఉత్సవ్ -2025**



**విజయవాడ సెంట్రల్, జూలై 25 (మనం న్యూస్):** ఒకప్పుడు విజయవాడ అంటే సినిమా, ఆటోమొబైల్, పత్రిక, రాజకీయ రంగాలకు రాజధానికిగా ఉండేది. విజయవాడ అంటే వాటితో పాటు వేసవి కాలంలో ఎగ్జిబిషన్ అనే గుర్తింపు వుండేది. మారిన కాలానికి అనుగుణంగా విజయవాడకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు దసరా శరన్నవరాత్రుల సమయంలో తొమ్మిది రోజుల పాటు విజయవాడ ఉత్సవ్ -2025 నిర్వహించనున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో విజయవాడ ఉత్సవ్-2025 ప్రిలిమనరీ మీటింగ్ ఫార్చ్యూన్ మురళీ హోటల్ లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి నగరంలోని ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, ఎన్.ఐ.ఆర్.లు, విజయవాడ ఎగ్జిబిషన్ సొసైటీ నాయకులు హాజరైయ్యారు. విజయవాడ ఉత్సవ్ -2025 ను నిర్వహించే శ్రేయాస్ మీడియా ప్రజెంటేషన్ ద్వారా వివరాలు తెలియచెప్పారు. గొల్లపూడిలో ఎగ్జిబిషన్, తుమ్మలపల్లికళాక్షేత్రంలో కల్చరల్ ఈవెంట్స్, పున్నమి ఘాట్ లో కార్నివాల్, లేజర్ ఈవెంట్స్ ఉంటాయని తెలిపారు. అలాగే ప్రతిరోజు ప్రకాశం బ్యారేజ్ పై రాత్రి సమయంలో ఫైర్ వరక్స్ జరుగుతాయని వివరించారు. నగరమంతా విద్యుత్ దీపాలతో అటు యువతను ఆకర్షించే విధంగా , ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడే విధంగా అలకరిస్తామని తెలిపారు. విజయవాడ ఉత్సవ్ పై వ్యాపార వేత్తలు, ఎన్.ఆర్.ఐలు తమ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ దసరా అంటే మైసూర్ ఉత్సవాలు కాకుండా, విజయవాడ ఉత్సవ్ గుర్తు వచ్చే విధంగా విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తామన్నారు. ఈ ఉత్సవ్ ప్రతి ఏడాది నిర్వహిస్తామన్నారు. ఈ ఉత్సవ్ లో భాగంగానే గొల్లపూడి లో ఎగ్జిబిషన్ పునః ప్రారంభిస్తామన్నారు. అలాగే విజయవాడ ఉత్సవ్ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. ఇందిరా గాంధీ స్టేడియంలో నగరాన్ని వీక్షించేందుకు హెలికాప్టర్స్ ఏర్పాటు కూడా చేస్తున్నట్లు తెలిపారు. ఇక పున్నమి ఘాట్ వద్ద వాటర్ స్పోర్టస్ నిర్వహిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ విజయవాడ ఉత్సవ్ -2025 కి సంబంధించి కొన్ని సలహాలు సూచనలు అందించారని వాటి ప్రకారం ముందువెళుతున్నట్లు తెలిపారు. విజయవాడ ఉత్సవ్ ను చూడటానికి వచ్చే పర్యాటకులు మూడు నాలుగు రోజులు వుండాలనిపించే విధంగా నిర్వహిస్తామన్నారు. విజయవాడ నగరంగా పర్యాట రంగంలో అభివృద్ధి సాధించే విధంగా కృషి చేస్తామన్నారు. ఎన్టీఆర్ కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా విజయవాడ నగరానికి గుర్తింపు రావటానికి విజయవాడ ఉత్సవ్ ఒక బ్రాండ్ కావాలని ఆకాంక్షించారు. విజయవాడ ఉత్సవ్ ను విజయవంతం చేసేందుకు సలహాలు, సూచనలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టూరిజం స్పెషల్ సెక్రటరీ అజయ్ జైన్, కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, నగర పోలీస్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డు మూసివేత

**విజయవాడ పశ్చిమ, జూలై 25 (మనం న్యూస్)** విజయవాడ ఇంద్రకీలాద్రి పైన కనకదుర్గమ్మ ఆలయానికి వెళ్లే ఘాట్ రోడ్డును శుక్రవారం ఆలయ అధికారులు మూసివేశారు. ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. విజయవాడలో భారీ వర్షాల నేపథ్యంలో ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డు అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. రోడ్డు మీద కొండ చరియలు విరిగి పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున భద్రతా పరంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. భక్తుల వాహనాలను కనకదుర్గ నగర్ వైపు మళ్లిస్తున్నారు. ఈ మేరకు భక్తులు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# మల్కాపురం లో వర్షం సైతం లెక్కచేయకుండా బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి ప్రజాస్పందన



**జగ్గయ్యపేట జులై 25 మనం న్యూస్ :** జగ్గయ్యపేట మండలం మల్కాపురం గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం సందర్భంగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వైఎస్ఆర్ సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి , జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆదేశాల మేరకు బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట మండలం మల్కాపురం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు బూడిద నర్సింహారావు ఆధ్వర్యంలో చంద్రబాబు మేనిఫెస్టోని గుర్తుకు తెస్తూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయని వాగ్దానాలు వివరిస్తూ కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు బూడిద నర్సింహారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం లేదని ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాలను గుర్తు చేశారు. కూటమి పాలనల్లో ప్రజలను ఎలా మోసం చేసారో గ్రామ ప్రజలకు క్యూఆర్ కోడ్ స్కానర్ ఆవిష్కరించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజవర్గ మహిళా అధ్యక్షురాలు చల్లా సుశీల, నియోజవర్గ అంగన్వాడి విభాగ అధ్యక్షురాలు ధారావతు శ్యామల, మండల మహిళా అధ్యక్షురాలు కాసర్ల గడ్డ సీతమ్మ, మండల ఉపాధ్యక్షులు గడ్డం రామకృష్ణ, బలవంతపు కోటేశ్వరరావు, మోకపోగు నాగరాజు, అంబోజి చిన్న వెంకయ్య, లక్ష్మి శెట్టి నవీన్, గాద వంశీ, మహిళలు కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పామర్రు వైసిపి మండలస్థాయి సమావేశం




**పామర్రు, జూలై 25 (మనం న్యూస్):** పామర్రు పట్టణంలోని బొమ్మారెడ్డి సీతరెడ్డి కళ్యాణ మండపంలో పామర్రు వైఎస్సార్ సిపి మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ హాజరయి ప్రసంగించారు. పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చెయ్యాలని, రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరు కూడా టీడీపీ , కూటమి ప్రభుత్వ మోసాలను స్కాన్ చేసి ప్రజలకు ఎలా వివరించాలి అనే అంశం పై నాయకులుకు, కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సింహాద్రి, రేపల్లెల జన్మదిన వేడుకలు



**అవనిగడ్డ, జూలై 25 (మనం న్యూస్):** కృష్ణాజిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహాద్రి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేపల్లె శ్రీనివాసరావు గార్ల జన్మదినోత్సవం సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారు వారి తనయుడు యువ నాయకులు సింహాద్రి వికాస్ గారి, ఆదేశాల మేరకు అవనిగడ్డ పార్టీ కార్యాలయం నందు వివిధ హోదాలలోని ప్రజా ప్రతినిధులు మరియు వివిధ విభాగాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంచి వారి ఇరువురి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, వారికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# తాడిగడప మున్సిపాలిటీకి మహర్దశ

- **పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్**



**పెనమలూరు, జూలై 25 (మనం న్యూస్):** పెనమలూరు నియోజవర్గం కార్యాలయంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో సిఆర్డిఏ ద్వారా సుమారుగా 105 కోట్లతో టెండర్లు పిలవడం జరిగిందన్నారు. బందర్ రోడ్డు నుంచి ఆర్టీసీ టర్నల్ మీదగా బల్లెంవారి వీధి నుంచి సెంటర్ లైటింగ్ తో సుమారుగా 68 కోట్ల రూపాయల టెండర్లు పిలిచామన్నారు. మహానాడు రోడ్డు కానూరు నుంచి పోరంకి నిడమానూరు రోడ్డు వరకు 30 కోట్ల రూపాయల టెండర్లు పిలవడం జరిగిందన్నారు. పంటకాలవ రోడ్డు సాలిపేట నుంచి గంగూరు చేపలకుండీల వరకు 6 కోట్ల 20 లక్షల రూపాయలుతో టెండర్లు పిలవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణకు ధన్యవాదాలు తెలుపారు. సిఆర్డిఏ క్యాపిటల్ రీజియన్ డెవలప్మెంట్ ద్వారా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి ఒక సదా అవకాశం ఉందన్నారు. అంతర్గతంగా డ్రైనేజీలు, రోడ్లు వెయ్యటానికి గత సంవత్సరం సుమారుగా 15 కోట్ల రూపాయలు కానూరులో ఖర్చుపెట్టామన్నారు. గత 4 రోజుల క్రితం సిఆర్డిఏ ఫండ్స్ క్రింద 9 కోట్లు టెండర్లు పిలవటమైనదన్నారు. రానున్న 5 నెలల్లో తాడిగడప మునిసిపాలిటీని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసి ప్రగతి బాటలో నిలుపుతామని ఆయన స్పష్టం చేశారు.